తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 194
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం 22-02-2024




## గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

- తల్లి రాక కోసం ఎదురుచూపు..
- నేడు చిలుకలగుట్ట నుంచి సమ్మక్క రాక
- నిర్విఘ్నంగా తొలి ఘట్టం.. భక్త జనసంద్రంగా మేడారం

**జయభేరి, ములుగు, ఫిబ్రవరి 21:**

మేడారం మహా జనసంద్రమైంది. తల్లుల కోసం నలుదిశల నుంచి పరుగుపరుగున తరలి వచ్చిన బిడ్డలతో మహారణ్యం జనారణ్యమైంది. ఎటుచూసినా జనం.. పుట్టపగిలి చీమలొచ్చి నట్టు! ఎటుచూసినా పారవశ్యం.. జనగంగ జంపన్నవాగులో ఓలలాడినట్టు! పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు ఇప్పటికే చేరుకోగా.. సారలమ్మ రాకతో మేడారం దేవనగరిగా మారిపోయింది. కన్నెపల్లి కల్పవల్లి పాదస్పర్శతో మహాజాతర తొలిఘట్టం ప్రారంభమైంది.

మేడారం మహా జాతరలో తొలి ఘట్టం నిర్విఘ్నంగా పరిపూర్ణమైంది. కన్నెపల్లి నుంచి తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి 12.12 గంటలకు గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను కనులారా ..మిగతాది 2 లో



## తెలంగాణను దోచుకున్నారు




- తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిస్తేనే మనం గెలిచినట్టు: కోస్గి సభలో సీఎం రేవంత్ వ్యాఖ్య
- అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్పై బీఆర్ఎస్, బీజేపీల కుట్ర
- అయినా ప్రజలు అప్రమత్తతతో కాంగ్రెస్ను గెలిపించారు
- ఉమ్మడి రాష్ట్రం నాటికంటే కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు ఎక్కువ నష్టం
- వారంలోగా రూ.500కు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్..
- త్వరలోనే రూ.2లక్షల రుణమాఫీ
- కొడంగల్ సెగ్మెంట్ పరిధిలో రూ.4,369.14 కోట్ల అభివృద్ధి
- పనులకు శంకుస్థాపనలు, ప్రారంభాలు
- రెండేళ్లలో నారాయణపేట లిఫ్టు పూర్తి: ఉత్తమ్
- బీఆర్ఎస్-బీజేపీలది చీకటి ఒప్పందం
- ఏపీ సీఎం నీళ్లు తీసుకెళ్తుంటే సహకరించారు..




## ప్రభుత్వ భూముల పరిరక్షణకు జర్నలిస్టులు కృషి చేయాలి

- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే బాధ్యత మాది
- మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్

## దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్స్

- ఉత్తమ నటుడిగా షారుఖ్ ఖాన్.. ఉత్తమ నటి: నయనతార

**జయభేరి, ముంబై, ఫిబ్రవరి 21:**

సినీ చరిత్రలో ప్రతిష్టాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024' అవార్డుల కార్యక్రమం మంగళవారం రాత్రి ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి. జవాన్లో షారుఖ్ నటనకు గాను ఉత్తమ నటుడిగా హీరోయిన్గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకుంది.







## ఉద్రిక్తంగా మారిన ఢిల్లీ

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21**


పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులు.. కేంద్ర ప్రభుత్వానికి డెడ్లైన్ విధించారు.ఉదయం 11 గంటల వరకు.. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఛలో ఢిల్లీ కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పంజాబ్హర్యానా సరిహద్దు అయిన శంభు బోర్డర్ నుంచి ఢిల్లీ వైపు బయల్దేందుకు సిద్ధమయ్యారు రైతులు. ఢిల్లీ దిశగా ట్రాక్టర్లు, ట్రాలీలతోనే బయల్దేరాలని నిర్ణయించారు. ఈసారి పోలీసుల టియ్యర్ గ్యాసుల ప్రయోగం, పిల్లెట్స్, వాటర్ కెనాన్ల నుంచి తప్పించుకునేందుకు ఫుల్ ప్రిపేర్డ్గా వెళ్తున్నారు రైతులు. భాష్పవాయు గోళాల నుంచి రక్షణ కల్పించేందుకు ముఖాలకు అడ్వాన్స్డ్ మాస్కులు, హెల్మెట్లతో పాటు.. ఇనుప షీల్డులతో ముందుకెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. డ్రోన్లను కూల్చేందుకు పతంగులు సిద్ధం చేశారు. టియ్యర్ గ్యాస్ వ్యాపించకుండా అడ్డుకునేందుకు ఉప్పు ప్యాకెట్లను, గోనె సంచులు కూడా రెడీ చేసుకున్నారు రైతులు. కాంక్రీట్ బ్లాక్లు, బారికేడ్లు, ఇనుప కంచెలు తొలగించేందుకు.. జేసీబీలను రెడీ చేసుకున్నారు.డెడ్లైన్ ముగిసిన తర్వాత ఢీల్లీ వైపు తమ ప్రయాణం కొనసాగిస్తామని రైతు నాయకులు స్పష్టం చేశారు. ఇకపై ఏం జరిగినా కేంద్రమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కేంద్రం వెంటనే.. ఒక రోజు పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరపై చట్టాన్ని ఆమోదించాలంటున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు.. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, గత రైతు ఉద్యమంలో చనిపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు రైతులు.

తమని ఎట్టి పరిస్థితుల్లోనూ ఢిల్లీలో అడుగుపెట్టనివ్వకూడదని కేంద్ర ప్రభుత్వ ఉద్దేశంలా కనిపిస్తోందన్నారు రైతులు. రైతులను ఎక్కడికక్కడ నిర్బంధిస్తున్నారని, హర్యానా ..మిగతాది 2 లో

## మరో అవినీతి తిమింగలం కీసర సబ్ రిజిస్టర్...!?

- కరెన్సీ కట్టలకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న వైనం...
- ధనార్జినే ధ్యేయంగా సబ్ రిజిస్టర్ పయనం...
- ఉన్నతాధికారులకు విన్నవించుకున్న పట్టించుకోని రెవెన్యూ అధికార యంత్రాంగం...
- ఇదిలాగే కొనసాగితే
- ఈ సబ్ రిజిస్టర్ మరింత అక్రమార్చనకు పాల్పడే అవకాశం....

**సబ్ రిజిస్టర్ గా ఉన్నప్పుడే ఎన్ని కోట్ల నిధులు దోచుకున్నాడు అంటే రిజిస్టార్ లో ఉన్నత ఉద్యోగం పొందినంక ఇంకెంత తెలంగాణ సంపాదన దోచుకుంటాడు అనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి...**



▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణను దోచుకున్నారు

''రాష్ట్ర నలుమూలలా ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఇంకా మన యుద్ధం అయిపోలేదు. ఇది విరామం మాత్రమే. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని కార్యకర్తలు విశ్రాంతి తీసుకుందామనుకోవద్దు. 17 ఎంపీ సీట్లలో 14 సీట్లు గెలిచినప్పుడే పార్లమెంట్లో పట్టుసాధిస్తాం. అప్పుడే రాష్ట్రంలో కాంగ్రెస్ యుద్ధం గెలిచినట్లు. అప్పుడే తెలంగాణ కాంగ్రెస్కు గొప్పదనం. కొడంగల్కు గౌరవం దక్కుతాయి..''అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కొడంగల్ నియోజకవర్గ పరిధిలో రూ.4,369.14 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు కోస్గి పట్టణం వేదికగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మహిళా సంఘాలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం కోస్గి పట్టణ శివార్లలోని కొడంగల్ రహదారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ మాట్లాడారు. ''ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలసి కుట్ర చేశాయి. బీఆర్ఎస్ గెలుపు కోసం బీజేపీ ఓడినా ఫర్వాలేదని చూశాయి. కానీ ప్రజలు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ను గెలిపించడంతో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. ఇప్పుడు ఒకరు పొత్తు అంటారు.. ఇంకొకరు చెప్పుతో కొడతా అంటారు. వాళ్ల మాటలు నమ్మొద్దు. వాళ్లు కాంగ్రెస్ను దెబ్బతీయాలని కుట్రపన్నుతున్నారు.

గతంలో కరీంనగర్లో ఓడిపోతాననే కేసీఆర్ మహబూబ్నగర్ జిల్లాకు వలస వచ్చారు. పాలమూరు నుంచి ఎంపీగా గెలిపించినందుకే తెలంగాణ సాధించి సీఎం అయ్యే అవకాశం దక్కిందని కేసీఆర్ అన్నారు. మరి పదేళ్లు సీఎంగా ఉండి పాలమూరుకు ఏం చేశారు? పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పనులు కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్లు తీసుకున్నారే తప్ప ఏం ఒరగబెట్టారు? ఇక్కడి ప్రజలకు క్షమాపణలు చెప్పాకే కేసీఆర్ పాలమూరులో ఓట్లు అడగాలి. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు చిన్నారెడ్డి ప్రారంభించిన ఉద్యమంలో కేసీఆర్ దూరి తెలంగాణను దోచుకున్నారు. ఇప్పుడు ప్రజలు ఛీకొట్టి ఇంట్లో కూర్చోబెడితే.. అల్లుడు నల్లగొండ నుంచి, కొడుకు మహబూబ్నగర్ నుంచి పాదయాత్ర చేపడతారట. మళ్లీ పాలమూరు జిల్లాకు ఎందుకు వస్తారు? నెట్టెంపాడు, భీమా, కోయిల్సాగర్, దేవాదుల, కల్వకుర్తి, ఎస్ఎల్బీసీ, ప్రాణహిత పూర్తిచేయలేదేం?

బీజేపీ, బీఆర్ఎస్లది చీకటి ఒప్పందం. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు గడ్డ వేదికగా 'పాలమూరురంగారెడ్డి' ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని మోదీ చెప్పారు. ఇప్పుడు కిషన్రెడ్డి, డీకే అరుణ, జితేందర్రెడ్డిలను అడుగుతున్నా.. జాతీయ హోదా ఎందుకివ్వలేదు? వికారాబాద్కృష్ణా రైల్వేలైన్ను కాంగ్రెస్ హయాంలో మంజూరు చేస్తే.. గత పదేళ్లలో తట్టెడు మట్టి తీయలేదు. కేంద్ర మంత్రిగా కిషన్రెడ్డి, మరో ముగ్గురు బీజేపీ ఎంపీలు ఉన్నారు కదా.. రాష్ట్రానికి నలుగురు కలిసి నాలుగు రూపాయలైనా తెచ్చారా?'' అని రేవంత్ మండిపడ్డారు. కొడంగల్ ప్రజలు ఆశీర్వదించడంతోనే తాను సీఎంగా నిలబడి మాట్లాడుతున్నానని చెప్పారు. సమావేశంలో చివరిలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్రెడ్డిని ఆశీర్వదించాలని.. కొడంగల్ నుంచి 50వేలకుపైగా మెజార్టీ అందించాలని రేవంత్ పిలుపునిచ్చారు. దీంతో పరోక్షంగా మహబూబ్నగర్ లోక్సభ అభ్యర్థి వంశీ పేరును ప్రకటించారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర సీఎంలకు తెలంగాణ అంటే భయం ఉండేది. నిధులు, జల దోపిడీకి పాల్పడాలంటే.. తెలంగాణ నాయకులు ప్రశ్నిస్తారనే భయం ఉండేది. కానీ తెలంగాణ సీఎంగా కేసీఆర్ బరితెగించారు. ఏపీ సీఎం పోతిరెడ్డిపాడు, రాయలసీమ లిఫ్టు, మల్యాల ద్వారా రోజుకు 12 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించుకుపోతుంటే సహకరించారు. పైగా ఏపీ సీఎంను ప్రగతిభవన్కు పిలిపించి పంచభక్ష్య పరమాన్నాలు తినిపించారు. 203 జీఓ ద్వారా రాయలసీమను రత్నాలసీమ చేస్తాననీ చెప్పారు. కానీ పార్లమెంట్కు పంపించిన పాలమూరు ప్రజల కోసం ఇక్కడి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి? అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంపును అమల్లోకి తెచ్చాం. దేశంలో మోదీ, రాష్ట్రంలో కేడీ కలసి రూ.400 ఉన్న సిలిండర్ను రూ.1,200కు పెంచారు. మేం వారం రోజుల్లో రూ.500కే సిలిండర్ అందజేయనున్నాం. అలాగే 200 యూనిట్లలోపు వినియోగించే పేదలకు ఉచిత విద్యుత్ను అమల్లోకి తెస్తాం. పెండింగ్లో ఉన్న రైతుబంధు డబ్బులను వచ్చే నెల 15లోగా వేస్తాం. త్వరలోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం.

బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం వల్లే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎంతో గోస పడిందని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి పేర్కొన్నారు. రెండేళ్లలోనే దీనిని పూర్తిచేస్తామన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పాలమూరు, నల్లగొండ అత్యంత వివక్షకు గురయ్యాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబపాలనలో తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ఈ సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్, మంత్రి దామోదర రాజనర్సింహ, సీనియర్ నేత మల్లు రవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్రెడ్డి, రామ్మోహన్రెడ్డి, పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, మనోహర్రెడ్డి, మధుసూదన్రెడ్డి, శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. సారలమ్మను తోడ్కొని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా ఆయనను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీ, కోయ గిరిజనుల పూజా విన్యాసాలతో కన్నెపల్లి మార్మోగింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్కసారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కన్నెపల్లి సారలమ్మ గుడి నుంచి మేడారంలోని గద్దెల వరకు తోడ్కొని బయల్దేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరెసారె పెట్టి, కొబ్బరికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. అక్కడినుంచి జంపన్న వాగుకు చేరుకోగా.. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లుకడిగి మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకోగా.. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజుల వడ్డెలు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారి వారి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. శివాలూగె శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సారలమ్మకు నీరాజనం పలికారు. కన్నెపల్లి నుంచి జంపన్నవాగు దాక ఒక దృశ్యం.. జంపన్నవాగు నుంచి మేడారం వరకు మరో దృశ్యం! ఈ రెండు దృశ్యాల నడుమ జంపన్నవాగు ఒక్కసారిగా కోల్..కోల్.. రాగాలతో ఓలలాడింది. ఉప్పొంగిన జంపన్న అక్క కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్నాడా అన్నంత ఉద్విగ్న వాతావరణం నెలకొన్నది. మేడారం పొలిమేరలోకి సారలమ్మ రాగానే సంబుర వాతావరణం వెల్లివిరిసింది. సారలమ్మ మేడారం గుడిలోకి చేరగానే ఆదివాసీ సంప్రదాయ విన్యాసాలతో డోలి మోతలు, కొమ్ము బూరల నాదాలతో దద్దరిల్లాయి. పూజలు నిర్వహించిన అనంతరం సారక్కను మేడారం గద్దెపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు వారి వారి గద్దెలపై ఆసీనులయ్యారు. మేడారం జాతరలో అత్యంత ఉద్విగ్నతకు లోనయ్యే ఘట్టం సమ్మక్క ఆగమనం.

## ఉద్రిక్తంగా మారిన ఢిల్లీ

కశ్మీర్ను తలపిస్తోందన్నారు. తాము పంట పండించే రైతులమని, హింస తమకు అవసరం లేదని,.. శాంతినే కోరుకుంటున్నామని చెప్పారు. చర్చల ద్వారా పరిష్కారం కావాలనుకుంటే ఢిల్లీవైపు తమను అనుమతించాలని కోరుతున్నారు. కేంద్రం తమ డిమాండ్లపై ఒకడుగు ముందుకేస్తే.. రెండు అడుగులు ముందుకు వేసేందుకు తామూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు రైతు నాయకులు.. కాగా.. రైతుల ఛలో ఢిల్లీ కారణంగా సరిహద్దుల్లో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. రైతులు దూసుకొచ్చే అవకాశం ఉందని.. ఢిల్లీ సరిహద్దుల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కాంక్రీట్ బ్లాక్లు, బారికేడ్లు, ఇనుప కంచెలు, కంటైనర్ల గోడలతో ఢిల్లీవైపు వచ్చే దారులు మూసివేశారు. ఘాజీపూర్ సరిహద్దు దగ్గర భారీగా బలగాలను మోహరించారు. సింఘు, టిక్రి సరిహద్దులను క్లోజ్ చేశారు. సరిహద్దులో రోడ్లపై పెద్ద సంఖ్యలో పోలీసుల్ని మోహరించారు. వందలాదిగా సిమెంట్ దిమ్మల్ని అడ్డంగా పెట్టేశారు. అటు, రోడ్ల దిగువ నుంచి ట్రాక్టర్లు రాకుండా జేసీబీలతో కందకాలు తవ్వించారు. బోర్డర్లో భారీగా అంబులెన్స్లు కూడా ఏర్పాటు చేశారు.

# జన జాతర మేడారం..
# పట్నం వాసుల యాతన నరకం...

**నిజమే మేడారం సమ్మక్క సారక్క జాతరకు ప్రభుత్వం నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అంచనాలతో సమ్మక్క సారక్క జాతరకు నడుం బిగించి దాదాపు వేల సంఖ్యలో బస్సులను అక్కడికి పంపించింది. విషయంపై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సంధిస్తున్న అక్షర యజ్ఞం...**




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క దేవి దేవతల జాతరలు అట్టహాసంగా కొనసాగుతాయి. రాష్ట్రం సాధించుకున్న తర్వాత బోనాలు బతుకమ్మ ఇలా సమ్మక్క సారక్క జాతర కొన్ని రాష్ట్ర పండుగలుగా గుర్తించి వాటికి తగిన ప్రోత్సాహం కల్పించింది. కానీ పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకు ఈ పండుగ మేడారం జాతర రావడం భారీ అంచనాలతో ప్రభుత్వం వాటికి సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడం నగరవాసులకు తీవ్ర ఇబ్బందులను గురిచేస్తుంది. హైదరాబాదు నగరంలో విద్యార్థులు కాలేజీలు పాఠశాలలకు వెళ్లే బడి పిల్లలకు పనులకు వెళ్లే మహిళలకు తీవ్ర ఇబ్బందిగా మారుతుంది.. పండుగను ఎవరు వద్దనలేదు కానీ పట్టణంలో రెగ్యులర్ గా తిరిగే బస్సులను కూడా పండుగ కోసం ప్రత్యేక బస్సులుగా నిర్ణయించడంపై జనాలు ఆవేశాన్ని వెలగకుతున్నారు..

మేడారం జాతరను చూడడానికి తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్త జన సందోహం జనసంద్రంగా మారుతుంది. సమ్మక్క సారక్కకు బంగారాన్ని సమర్పిస్తున్న భక్తులు జంపన్న వాగులో స్నానాలు చేసుకొని పూర్తిగా అమ్మవార్లను యాది పెట్టుకుని పునీతులు అవుతున్నారు. ఇదంతా చెప్పుకోవడానికి బాగానే ఉన్నా ప్రజల కనీస అవసరాలు పట్టించుకోని ప్రభుత్వాన్ని తప్పుపడుతూ ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ఘాటు విమర్శలు చేస్తున్నాయి.. వైపు 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాల్లో 13 సంక్షేమ పథకాలను కచ్చితంగా 100 రోజుల్లో అమలు చేస్తాం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు నత్తనడక నడుస్తున్నట్టుగా కనిపిస్తోంది. నిజం వాస్తవానికి మాట్లాడుకుంటే కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ రేవంత్ రెడ్డి కార్యవర్గం గత ప్రభుత్వం అవినీతి అక్రమాలు కబ్జాలు ప్రాజెక్టుపై జరిగిన అవినీతిని కక్కిస్తాం అని శాసనసభ సాక్షిగా అటు అధికారం రాకముందు జనాల్లో శపథం చేసిన వాటిపై దూకుడుగా వ్యవహరిస్తూ ఇప్పుడు మేడారం జాతరకు తెలంగాణ బస్సులను జాతరకు కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయం పై మహిళా శిరోమణులు ఆవేశంతో నానాశాపనార్థాలు పెడుతున్నారు.

**అసలే ఆరు గ్యారెంటీ ల పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న బస్సులను మొత్తం తీసేసి మేడారం జాతరకు పెట్టడం వల్ల మహిళ శిరోమణులు చేసిన మేలును మర్చిపోయి ఇదేం ప్రభుత్వం అనే విమర్శల కు గొంతేత్తుతున్నారు. అసలే తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ వ్యవస్థను చిన్నభిన్నం చేసిన కేసీఆర్ పాలన గాడిలో పెట్టాల్సింది పోయి తెలంగాణ ప్రజలను రవాణా సౌకర్యం అంతంతగా ఉన్న ఆర్టీసీ బస్సులను పూర్తిగా మేడారం జాతరకు తరలించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. జాతరను గొప్పగా చేస్తున్న ప్రభుత్వం మరి వాటికి రవాణా సౌకర్యం కోసం కనీసం ప్రైవేటు వెహికల్స్ నైనా ఎందుకు తీసుకోలేదు అన్న ప్రశ్నలు సంధిస్తున్నారు... కోపం వచ్చినా కష్టం వచ్చినా దుఃఖం వచ్చినా ఆర్టీసీ బస్సులపై చూపించడం ఆనవాయితుగా వస్తున్న ఆచారం. అదే ఆశరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తోందా?**



అసలే ఆరు గ్యారెంటీ ల పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న బస్సులను మొత్తం తీసేసి మేడారం జాతరకు పెట్టడం వల్ల మహిళ శిరోమణులు చేసిన మేలును మర్చిపోయి ఇదేం ప్రభుత్వం అనే విమర్శల కు గొంతేత్తుతున్నారు. అసలే తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ వ్యవస్థను చిన్నభిన్నం చేసిన కేసీఆర్ పాలన గాడిలో పెట్టాల్సింది పోయి తెలంగాణ ప్రజలను రవాణా సౌకర్యం అంతంతగా ఉన్న ఆర్టీసీ బస్సులను పూర్తిగా మేడారం జాతరకు తరలించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి.. జాతరను గొప్పగా చేస్తున్న ప్రభుత్వం మరి వాటికి రవాణా సౌకర్యం కోసం కనీసం ప్రైవేటు వెహికల్స్ నైనా ఎందుకు తీసుకోలేదు అన్న ప్రశ్నలు సంధిస్తున్నారు... కోపం వచ్చినా కష్టం వచ్చినా దుఃఖం వచ్చినా ఆర్టీసీ బస్సులపై చూపించడం ఆనవాయితుగా వస్తున్న ఆచారం. అదే ఆశరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తోందా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక సందు దొరికితే శాపనార్థాలు పెడదాం అన్నట్టుగా చూస్తున్న ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రజల్లో కొంత అసహనాన్ని రేకెత్తించేలా చేస్తున్నాయి... పండగ సరే మరి ప్రజల కష్టాలను ఎవరు పట్టించుకుంటారు అన్న ప్రశ్నలు బాహాటంగానే వెలువెత్తుతున్నాయి... ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అందరూ పునరాలోచించుకొని జాతరలో అమ్మవారికి కేటాయించిన బస్సులను నడిపిస్తూనే పట్నంలో మహిళా శిరోమణులకు రవాణాకు ఇబ్బందిగా కలిగిస్తున్న అసౌకర్యాన్ని గుర్తించి వెంటనే బస్సులను వెనక్కి పంపాలని కోరుతున్నారు... భక్తి ఉండాలి కానీ మరీ ఇంత మొక్కుబడిగా మూకుమ్మడిగా ఉన్న బస్సులను అక్కడికి తరలించడం నగరవాసులను ఇబ్బందికి గురి చేస్తున్నాయి... మంత్రి సీతక్క పరిపాలన పూర్తిగా పక్కనపెట్టి మేడారం జాతరలోనే కాలాన్ని గడుపుతూ తన బాధ్యతను మరిచిపోయిందా అన్నట్టుగా సీతక పాలన కొనసాగుతుందని ప్రతిపక్షాలు నోలెత్తుకుంటూ ఘాటు విమర్శలు చేస్తున్నాయి... ఏది ఏమైనా పెత్తనంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధులను సక్రమంగా నిర్వహించాలి కానీ ఒకే మూస ధోరణితో ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో ఘాటు విమర్శలకు వాళ్లే అవకాశం కలిగించినట్టు అవుతుంది.. అందుకే అంటారు ఎగిరి ఒక పండు అందుకున్న పోతే నాలుగు రాళ్లు మీద పడ్డట్టుగా అని... సంక్షేమ అభివృద్ధి అవినీతి అక్రమాలు వీటన్నింటిని రేసుగుర్రంలో పరిగెడుతూ చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని కాస్త పట్టించుకోవయ్యా అంటున్నారు మహాలక్ష్మి పథకం కింద ఫ్రీగా బస్సుల్లో తిరుగుతున్న మహిళ శిరోమణులకు వారి ప్రయాణానికి ఇబ్బందికి నిరసనగా విమర్శలు మొదలవుతున్నాయి... మేడారం జాతర అందరమూ వెళ్లి చూసేద్దాం. కానీ నగరవాసుల ప్రయాణానికి నరకయాతనంగా మారుతుంది సారు అంటూ పిన్నపాలు ముఖ్యమంత్రికి చేరేలా చేయాలని మహిళా శిరోమణులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నారు... ఏ ఒక్కరిని కదిలించిన ఏం చేయమంటారు మేడారం జాతరకు బస్సులన్నీ పంపించాడంట సీఎం అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు...



**...కడారి శ్రీనివాస్**
**కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత**

# అనకొండలను తవ్వుతున్న ఏసీబీ
## వణుకు పుట్టిస్తున్న నయా బాస్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 21 :**

తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతున్నారు ఏసీబీ అధికారులు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పలువురు అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేస్తోంది. చిన్న పనులకు సైతం లక్షల్లో లంచం డిమాండ్ చేస్తూ, ప్రజల కష్టార్జితాన్ని పిలిచి పిప్పి చేస్తున్నారు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు. అలాంటి అవినీతి అనకొండలపై ఏసీబీ కొరడా ఝులిపిస్తోంది.ఒక బాలకృష్ణ, ఒక జ్యోతి, ఒక సత్యనారాయణ, ఒక లచ్చు నాయక్.. వీరంతా ప్రభుత్వంలో పని చేస్తున్న ఉన్నతాధికారులు. ప్రజలకు అందించాల్సిన సేవలను నిర్వర్తించడం వీరి కర్తవ్యం. కానీ వీరు తమ కర్తవ్యాన్ని అడ్డం పెట్టుకుని సొంత అక్రమ ఆర్థిక సంపాదనను అంతకింతకు పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు ప్రజల కష్టార్జితాన్ని పీల్చి పిప్పి చేసి, చిన్న పనులకు సైతం లక్షల రూపాయల లంచాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి శాఖలోనూ అవినీతి అనకొండలు ఉన్నారు. వీరి భరతం పట్టేందుకు ఏసీబీ అధికారులు సైతం సిద్ధంగా ఉన్నారు. ఇటీవల కాలంలో ప్రజల నుండి లంచం డిమాండ్ చేస్తున్న పలువురు అధికారులను ఏసీబీ అరెస్టు చేసింది. ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతిని ఏసీబీ అధికారులు ఫిబ్రవరి 19న అరెస్టు చేశారు. మాసబ్ ట్యాంక్ లో ఉన్న తన కార్యాలయంలో ఒక బాధితుడు నుండి 84 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా ఆమెను పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లాలోని గాజుల రామారంలో జువైనల్ బాయ్స్ హాస్టల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. అయితే ఆ సాంక్షన్ బిల్లులపై సంతకం చేసేందుకు ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి 84 వేల రూపాయలు డిమాండ్ చేసింది. దీంతో బాధితులు గంగన్న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సోదాల అనంతరం బాధితుడు దగ్గర నుండి 84 వేల రూపాయలు తీసుకున్నందుకు ఆధారాలు రుజువు కావటంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం జ్యోతి నివాసంలోను ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మెహదీపట్నంలో ఉన్న జ్యోతి నివాసంలో ఎస్సీబీ అధికారులు భారీగా అక్రమ సంపాదన గుర్తించినట్టు సమాచారం. జ్యోతి ఇంట్లో ఎక్కడపడితే అక్కడ నగదు, బంగారం లభించినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. జ్యోతి ఇంట్లో సోదాల సమయంలో 65 లక్షల రూపాయల నగదుతో పాటు నాలుగు కిలోల బంగారు అభరనాలు దొరికాయి. దీంతో జ్యోతి పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మరోవైపు సోదాల సమయంలో జ్యోతికి అనారోగ్య సమస్యల తలెత్తడంతో, ఆమెను ఉస్మానియా హాస్పిటల్లో జాయిన్ చేశారు.

ఆమె పూర్తిగా కోరుకున్న తర్వాత నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో జ్యోతిని అధికారులు హాజరు పరిచనున్నారు.ఇక అవినీతి తిమింగలం హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ గురించి పుట్టలుగా కథలు బయటపడ్డాయి. ఆయన అక్రమ సంపదలను కొలిచేందుకు 20 రోజులుగా ఏసీబీ దర్యాప్తు చేస్తూనే ఉంది. హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్గా పనిచేయడంతో పాటు రేరా సెక్రటరీగాను శివ బాలకృష్ణ పని చేసిన హయాంలో ఇష్టానుసారంగా అనుమతులు, బిల్డింగ్ లేఔట్ పర్మిషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో సంబంధాలు, ఇలా ఒకటేమిటి అనేక అంశాల్లో శివ బాలకృష్ణ వేలు పెట్టాడు. అందిన కాడికి పుచ్చుకోవడం దొరికినంత దోచుకోడం శివ బాలకృష్ణ వ్యవహరించినట్టు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివ బాలకృష్ణ తో పాటు అతని సోదరుడు శివ నవీన్ కుమార్ ను సైతం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.అవినీతి అనకొండలుగా ఉన్న అధికారులు తమ పేరు మీదే కాకుండా తమ కుటుంబ సభ్యుల పేరు మీద బినామీ ఆస్తులను కూడా పెట్టి అక్రమ సంపాదనకు అధిపతులుగా మారుతున్నారు. ఇంట్లో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలు మిగతా వారందరినీ ఎలాగోలా సెటిల్ చేయొచ్చు అనే ఉద్దేశంతో చాలా మంది ఉంటారు. ఈ విషయంలో శివ బాలకృష్ణ మరో అడుగు ముందుకు వేసి తన కుటుంబ సభ్యులందరినీ సెటిల్ చేసేశాడు. భార్య కూతురు కొడుకు తమ్ముడు తమ్ముడు భార్య పేరు మీద భూములు రిజిస్టర్ చేయించాడు. జనగాం, మెదక్, యాదాద్రి భువనగిరి ప్రాంతాల్లో శివ బాలకృష్ణ బినామీలకు కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్టు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. అయితే శివ బాలకృష్ణ వెనుక ఉన్న పెద్దల గురించి ఏసీబీ త్వరలోనే దర్యాప్తు చేయనున్నట్టు సమాచారం. ఇక మరో అవినీతి అనకొండను ఏసీబీ అధికారులు కొద్దిరోజుల క్రితం అరెస్ట్ చేశారు. షామీర్పేట్ తాసిల్దార్గా పనిచేసిన సత్యనారాయణ ట్రాప్ కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. ఒక భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్ ఇచ్చేందుకు షామీర్పేట్ తాసిల్దార్ సత్యనారాయణ 30 లక్షల రూపాయలు డిమాండ్ చేశాడు.

ఇరిగేషన్ లో ఉన్న ఒక భూమికి క్లియరెన్స్ ఇచ్చి పాస్ బుక్కులు మంజూరు చేసేందుకు 30 లక్షల రూపాయలు డిమాండ్ చేశాడు. అందులో 10 లక్షల రూపాయలను తాసిల్దార్ సత్యనారాయణకు ఇచ్చాడు బాధితుడు. అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో శామీర్పేట్ తాసిల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఈ వ్యవహారంలో షామీర్పేట్ తహసిల్దార్ సత్యనారాయణతో పాటు అతని డ్రైవర్ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.నల్గొండ జిల్లాకు చెందిన ప్రభుత్వం జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ లచ్చు నాయక్ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ కావటంతో వివిధ సర్జికల్ టెండర్లకు సంబంధించిన అనుమతులు సూపరిడెంట్ చేతిలో ఉంటాయి. అయితే సర్జికల్ ఐటమ్స్ను నాన్ టెండర్ విభాగంలో మంజూరు చేసేందుకు బాధితుడు దగ్గర నుండి 3 లక్షల రూపాయల డిమాండ్ చేశాడు సూపరిండెంట్ లచ్చు నాయక్. దీంతో బాధితుడు అధికారులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించిన తర్వాత నల్గొండ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరిండెంట్ లచ్చు నాయక్ను అదుపులోకి తీసుకున్నారు.ఇలా అవినీతి అక్రమార్కుల భరతం పడుతున్నారు ఏసీబీ అధికారులు. గత కొన్ని నెలల వరకు కేవలం ట్రాప్ కేసులపై మాత్రమే దృష్టి సారించింది. ఏసీబీ ఐజీగా సీవీ ఆనంద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులు మరింత దూకుడు పెంచారు. ఆదాయానికి నుంచి ఆస్తులు కూడపెట్టుకున్న అధికారుల కేసులను ఏసీబీ ఫోకస్ చేసింది. రానున్న రోజుల్లో మరి కొంతమంది అధికారులపైన ఏసీబీ కొరడా ఝులిపించనున్నట్లు సమాచారం

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు జర్నలిస్టులు కృషి చేయాలి



- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే బాధ్యత మాది
- మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో తోటకూర వజ్రెష్ యాదవ్

**జయభేరి, మేడిపల్లి :**



మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు మీడియా ప్రత్యేక దృష్టి సారించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు "మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ " అధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ.. గత పాలనలో ఉన్న లోపాల కారణంగానే ప్రభుత్వం మారిందని ప్రజలు కోరుకున్న మార్పుకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వ పాలన ఉంటుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రస్తుతం మీడియా పరిస్థితులు మారాయని మారిన పరిస్థితులను ఉపయోగించి జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యతను నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నియోజకవర్గంలో నేను తీసుకుంటానని అన్నారు. అదే విదంగా నియోజకవర్గంలోని కార్పొరేషన్లు, మండల కేంద్రాలలో శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్మూరి ఎల్లయ్య అధ్యక్షత వహించగా.. ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి నివేదిక సమర్పించాడు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాంరెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, కార్పొరేటర్లు ఎంపల్ల అనంత్ రెడ్డి, కొత్త చందర్ గౌడ్, రాసాల వెంకటేష్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్, కో అప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, పులకండ్ల జంగారెడ్డి, ఎంసీపీఐ నాయకులు మూడి మార్టిన్, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు దుర్గా, ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు వీఎస్ఎన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రేగు శ్రీనివాస్, సుందర్, విష్ణు గౌడ్, కోశాధికారి రాము యాదవ్, కోఆర్డినేటర్ అంజన్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు మోతె రఘు తిరుపతిరెడ్డి, కొండకింది సురేందర్ రెడ్డి, శేరి కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, భగీరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ పంపిణీ




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం పడమటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు మాథ్స్ సైన్స్ స్టడీ మెటీరియల్ పి.ఆర్. ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదివి విద్యలో రాణించాలని రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద విద్యార్థులకు మరింత మెరుగన్న సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని సూచించారు పాఠశాల అభివృద్ధి కోసం గతంలో చాలా కృషి చేసి అదనపు గదులు నిర్మించామని రాబోయే కాలంలో మరిన్ని సౌకర్యాలు కల్పన కోసం మా వంతు సహకారం అందిస్తామని వారి పేర్కొన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండు రంగా రావు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ తయారుచేసి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి AISF జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి సిపిఐ గ్రామ కార్యదర్శి పల్లా రంగారెడ్డి, ఉడుత జంగయ్య, AISF డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్,పల్లె ప్రేమ్ కుమార్, పల్లె బారిములు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ ను కలిసిన ఎంపి అనిల్ కుమార్ యాదవ్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రం నుండి పార్లమెంటు (రాజ్యసభ) సభ్యునిగా ఎన్నికయిన ధ్రువపత్రాన్ని అందుకున్న సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. చిన్న వయసులో పెద్దల సభకు వెళ్ళే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మరో అవినీతి తిమింగలం కీసర సబ్ రిజిస్టర్...!?

**జయభేరి, మేడ్చల్:**



మేడ్చల్ జిల్లా కీసర రిజిస్టర్ మాయాజాలం... కీసర మండల లోని వివిధ గ్రామాలో మున్సిపాలిటీ లోని భూములు ఆంఫట్ చేస్తున్న సబ్ రిజిస్టర్ బాగోతం ఇది.. అగ్రికల్చర్ ల్యాండ్ ని తనకు అనుగుణంగా తానే ఉన్నతాధికారుల ప్రవర్తిస్తూ సబ్ రిజిస్టర్ నాన్ అగ్రికల్చర్ గా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి నాగారంలో ఎకరం 36 గుంటల భూమిని మున్సిపల్ పర్మిషన్ లేకున్నా ఉన్నట్టుగా చూపించి లేఅవుట్లు హిస్టారీతిగా సృష్టించి మేడ్చల్ జిల్లా కీసర సబ రిజిస్టర్ ఆడిన దొంగ నాటకానికి ఇదొక పరాకాష్ట.. ఇక వివరాల్లోకెళితే కీసర రెవెన్యూ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ రాంపల్లి సర్వేనెంబర్ 682 685లో ఉన్న 16 ఎకరాల 27 గుంటల భూమిలో అగ్రికల్చర్ నుండి నాన్ అగ్రికల్చర్ కిందికి మార్పి చేసి తన ఇష్టా రీతిగా ఇక్కడి సబర్ రిజిస్టర్ 16 ఎకరాల 27 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ నియమ నిబంధనలకు అతిక్రమించి ఫోర్జరీ సంతకాలతో అక్రమాలకు పాల్పడ్డాడు... ప్రభుత్వ ఆదాయానికి కోట్ల నిధులు గండి కొట్టే విధంగా కీసర రెవెన్యూ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ సభ రిజిస్టర్ ఆడిన నాటకం ఇప్పుడు అందరిని ఒకంత ఆశ్చర్యానికి గురిచేస్తుంది..
కీసర రెవెన్యూ పరిధిలోని చీర్యాల గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 123 124/ A సేల్ డీడ్ నెంబర్ 25 17/ 13 సరోజినీ అనే మహిళ సిబి రామకృష్ణ అనే వ్యక్తికి విక్రయించింది. 2013 సంవత్సరంలో అది జరిగింది కానీ 2024 సంవత్సరంలో డీడ్ ఆఫ్ క్యాన్సిలేషన్ చేసుకున్నారు. అంటే అమ్మిన వ్యక్తి ఐదు సంవత్సరాల తర్వాత కొన్న వ్యక్తి లేకుండా తన సేల్ డీడ్ని తానే క్యాన్సల్ చేసుకోవడం ఎలా సాధ్యమవుతుంది? అలా చేసుకోవాలంటే దానికి సంబంధించి అమ్మిన కొన్న వ్యక్తులు దగ్గర ఉండి రిజిస్ట్రేషన్ ని క్యాన్సల్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వాన్ని నియమ నిబంధనలను అతిక్రమించి సబ్ రిజిస్టర్ చేతివాటానికి పని పెట్టి 2013లో సదరు సరోజిని సేల్ వీడిలో తెలుగులో సంతకం చేసి 2024లో ఇంగ్లీషులో సంతకం చేసింది ఆ మహాతల్లి.. దీనికి కర్త కర్మ క్రియ పూర్తిగా కీసర రెవెన్యూ సబ్బు రిజిస్టర్ ఆడిన దొంగ నాటకం... ఇక నాగారం మున్సిపాలిటీ సర్వే నెంబర్లు 16 అలాగే 107 మొత్తం భూమి ఎకరం 36 గుంటల భూమిలో వ్యవసాయ భూమిని నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ గా మార్పు చేయకుండానే కీసర సబర్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతుండడం ఎన్నో అనుమానాలకు తెరతీస్తుంది...
ఇక ఈ విషయంపై వివరాల్లోకెళితే ల్యాండ్ కన్వర్షన్ కాకముందే భూమి రిజిస్టర్ చేయడం ఒక మోసం అయితే కన్వర్షన్ కాకపోవడం మరొక మోసం దీన్ని గమనించిన సబ్ రిజిస్టర్ నకిలీ గృహ నిర్మాణాన్ని కోసం పది రెండు 2024న పర్మిషన్ తీసుకున్నట్లు నకిలీ పేపర్ ను చూపిస్తూ మరో రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చూయించాడు... దీనికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఇలా 10 డాక్యుమెంట్లు తప్పుడు పద్ధతిన కొనసాగించి రిజిస్ట్రేషన్ లేకున్నా చేసుకున్నట్టుగా దొంగ నాటకాలు ఆడి పూర్తిగా కోట్ల విలువైన భూములను కాజేసే కుటిల పన్నాగానికి ఈ సబ్ రిజిస్టర్ పథకాన్ని రచించుకున్నాడు. 13 82/ 2024, 13 83, 13 84, 13 85, 13 86, 13 8 6, 13 87, 13 88, 13 89/ 2024, 14 72/ 2024 ఇలా 10 రిజిస్టర్ లేని డాక్యుమెంట్స్ ను రిజిస్టర్ అయినట్టుగా సబ్ రిజిస్టర్ చేసిన నకిలీ సంతకాలు నకిలీ పత్రాలపై దుండిగల్ల దుర్గాప్రసాద్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నేత అనే వ్యక్తి కంప్లైంటు రెవెన్యూ జిల్లా రెవెన్యూ రిజిస్టార్కు చేసిన విజిలెన్స్ అధికారికి చేసిన కలెక్టరేట్ కి సమర్పించిన జిల్లా రిజిస్టర్ ఆఫీస్ కి చేసిన ఎంక్వైరీ పెడతామంటారే కానీ పెట్టిన దాఖలాలు మాత్రం కనిపించడం లేదు..
ఇలా మేడ్చల్ జిల్లా కీసర సబ రిజిస్టర్ ఆఫీసులో ఈ సబ్ రిజిస్టరు చేస్తున్న అక్రమాలు అవినీతిపై ఉన్నతాధికారులకు ఎంత కంప్లైంట్ చేసిన పట్టించుకోవడం లేదంటే సబ్ రిజిస్టార్ కి రాజకీయ పలుకుబడి ఎంత ఉంది ఏంటి అని అనుమానాలకు తెరలేపుతోంది... రాజకీయంగా ధూమారం లేపుతున్న ఈ విషయంపై వెంటనే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నాడు... లేఅవుట్ చేయకుండా చేసినట్టుగా మునిసిపల్ పర్మిషన్ తీసుకోకుండా తీసుకున్నట్టుగా నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి ప్రభుత్వ రెవిన్యూ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఈ సబ్ రిజిస్టర్ ను వెంటనే సస్పెండ్ చేసి అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్లాట్లు కొన్న బాధితులు లబోది ఇవ్వమంటూ కంప్లైంట్ చేస్తున్నారు.... ఎందుకంటే సదరు ప్లాటుకున్న అభ్యర్థులకు అమ్మిన వ్యక్తి అందుబాటులో ఉండకపోవడం, ఇంకా అనేక అనుమానాలకు తెరతీస్తుంది.. 16 ఎకరాలు అగ్రికల్చర్ నుండి నాన్ అగ్రికల్చర్ గా మార్చిన ఈ సభ రిజిస్టర్ అతి తెలివికి కచ్చితంగా రెవెన్యూ యంత్రాంగం సెల్యూట్ చేయాల్సిందే... సబ్ రిజిస్టారా.... మజాకా.... అధికారం మన చేతిలో ఉంది ఎవడు ఏం చేసుకుంటారు అని అనుకునే ఇలాంటి రెవెన్యూ జలగలకు తగిన బుద్ధి చెప్పాలని బాధితులు కోరుతున్నారు.






## పశువులకు టీకాల పంపిణీ

**జయభేరి, మేడ్చల్ :**

సంకర జాతి పశువులకు థైలేరియా వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పూడూర్ పశువైద్యాధికారి కురుమూర్తి తెలిపారు. బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలువురు పాడి రైతుల పశువులకు థైలేరియా నివారణ టీకాలు అందజేశారు. ఈ సందర్భంగా సంకర జాతి పశువులలో వ్యాధి వచ్చి మరణించే ప్రమాదం ఉందని టీకా ఖచ్చితంగా వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ హేమంత్ రెడ్డి, వైద్య సిబ్బంది సుధ, శ్రీనివాస్, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకొండ :**

పి ఏ పల్లి మండలంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ , విశృత సాయి పర్యటన చేశారు, MGNREGS పథకం లో భాగంగా చిలుకమర్రి, భాలాజీ నగర్, పి ఏ పల్లి, అంగడిపేట, దుగ్యాల, మేడారం, పడమటి తండా, వద్దిపట్ల, గనిపల్లి భీమనపల్లి, కేశంనేనిపల్లి, గుడిపల్లి, గ్రామాలలో C C రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, పలుగ్రామాలలో ప్రజలు ఎదుకుంటున్న సమష్యలు అడిగి తెలుసుకోని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ZPTC శోభ ఏ వి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోడియా నాయక్, మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు సతీష్ రెడ్డి, PACS చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాం సింగ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, వైస్ MPP సరిత నరసింహ, మాజీ MPP సత్యనారాయణ రెడ్డి, MPTC లు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, విజయ లక్ష్మి, ఆంజనేయులు గౌడ్, పల్లె సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధర్మ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, కొర్ర బాలకృష్ణ, నేనావత్ లక్ష్మణ్, కోటి ముదిరాజ్, యశ్వంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు వంగాల వెంకట్ రెడ్డి, విజయ లక్ష్మి, ఆంజనేయులు గౌడ్, MPTC మధుసూదన్ రెడ్డి, అజయ్, శివ, రమేష్, అనిల్,రామావత్ సాయి రాథోడ్, రాజేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గుత్తా అమిత్ రెడ్డి ప్రత్యేక పూజలు



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవానికి బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ సుశీల, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ , మండల అధ్యక్షులు దస్రునాయక్, మండల మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాడ్గుల యాదయ్య, మండల యువజన అధ్యక్షులు తులసీరామ్, నెహ్రూ, పాండు నాయక్, గురు నాయక్, నరేష్ గౌడ్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండల కేంద్రం సాయి సుమంగళి గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచేపల్లి మధు కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల శంకర్, చింతపల్లి మండల యూత్ సిమర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీడియా పాత్ర ఎంతో కీలకం

- టీపీసీసీ రాష్ట ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్

**జయభేరి, మేడిపల్లి :**

ఘనంగా మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం... ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే మీడియా ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా తమ విలువైన సూచనలు అందజేసి రాష్ట్ర అభివృద్ధి లో ధన్యవాదాలు తెలియజేస్తూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. బుధవారం బుద్ధా నగర్ లోని మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మేడిపల్లి మండలంలో ప్రతీ ఒక్క జర్నలిస్టుకు కనీస వసతులు కల్పిస్తూ ప్రభుత్వం నుంచి అందించే ప్రతీ ఒక్క పథకం అందేలా నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మూడు చింతలపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, రసాల వెంకటేష్ యాదవ్, గుర్రాల వెంకటేష్ యాదవ్, పులకండ్ల జంగా రెడ్డి, కీసర మండల్ ప్రధాన కరదర్శి రామిడి విజయ్ రెడ్డి, కీసర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ రామ్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, లోకేష్, రాంచేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ "2024 డైరీ ఆవిష్కరణ "కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5th డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. ఈ కార్యక్రమంలో టీపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకటరెడ్డి, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి, బోడుప్పల్ 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్, కార్పొరేటర్ చందర్ గౌడ్, జంగయ్య, కోఆప్షన్ సభ్యులు భ్రమన్న గౌడ్ పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

- మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ "2024 డైరీ ఆవిష్కరణ" ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టిపిసిసి ఉపాధ్యక్షుడు,మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగ, సమస్యల పరిష్కారానికి సారదులుగా పాత్రికేయులు ఉంటారని, అనేక కష్టనష్టాలకు ఓర్చి నిరంతరం ప్రజా సేవలో ఉండి సమాచారాన్ని చేరావేస్తూ, ప్రముఖ పాత్ర పోషిస్తున్న విలేకరులు అనేక సమస్యలతో నేడు సతమతం అవుతున్నారని వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, ఇతర నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ "2024 డైరీ ఆవిష్కరణ "కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.


# జర్నలిజం అంటే సమాజం పట్ల బాధ్యత

- జర్నలిజం అంటే సత్యం కోసం అన్వేషణ, విచారణ, నైతిక ప్రమాణాల పట్ల అచంచలమైన నిబద్ధత.. అన్నింటికంటే ముఖ్యంగా సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండటం అని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జర్నలిజం సమాజం యొక్క ఆధునికీకరణ, అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు.

నేడు జర్నలిజం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నదని అన్నారు. నైతిక ప్రమాణాలు, వృత్తి నైపుణ్యం యొక్క క్షీణత వల్ల కొంతమంది జర్నలిస్టులు అనుసరించే పని శైలి, సంస్కృతి దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉండటంతో విశ్వసనీయతకు ముప్పుగా మారిందన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అంతరాన్ని తగ్గించే వారది అయితే ప్రధాన సమస్యలను హైలైట్ చేయడానికి బదులుగా పనికిరాని





అంశాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా, నిష్పాక్షికంగా పని చేయాలని అయితే వారిలో కొందరు స్పష్టంగా రాజకీయ పార్టీలు లేదా వ్యక్తుల ప్రతినిధులు, వారి ఎజెండాను ప్రచారం చేయడం సరికాదని తెలిపారు. ప్రెస్ క్లబ్లు, సీనియర్ జర్నలిస్టుల నిశ్శబ్దం కూడా పరిస్థితిని మరింత దిగజార్చుతోందన్నారు. మంచి, గుణాత్మకమైన, నైతికతతో కూడిన జర్నలిజం యొక్క ఎజెండాను తిరిగి శక్తివంతం చేయవచ్చని అన్నారు. ద్వేషపూరిత ప్రసంగాలు, ధృవీకరించని కంటెంట్ను వ్యాప్తి చేయడానికి అవకాశం ఇవ్వకుండా చూసుకోవాలన్నారు. తప్పుడు కథనాలను ప్రదర్శించే వారిని ఆమోదించకుండా ఉండటానికి సాధారణ ప్రజలు అలాంటి వ్యక్తులకు అనవసరమైన ప్రాధాన్యత ఇవ్వకుండా ఉండాలి. జర్నలిజం నిస్సందేహంగా చాలా గొప్పది మెరుగైన మరియు నైతిక విలువలతో కూడిన జర్నలిజం కోసం ఈ రంగంలోని సమస్యలను తొలగించడం.. ఈ సమయంలో ఎంతైనా అవసరముందని పేర్కొన్నారు.

# వీధి కుక్కల కోసం యాంటీ రేబిస్ టీకాలు

**జయభేరి, మేడిపల్లి :**

జంతు జనన నియంత్రణ, వీధి కుక్కల కోసం యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూక్రాస్ సంస్థతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఓయూ చేసుకున్నట్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిశేశ్వర్ రావు తెలిపారు.బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధి కుమారికి ఎంఓయూ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి కల్పించేందుకు మరింత విస్తృతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) నందు 50% వీధి కుక్కలకు ఆపరేషన్లు జరిగాయని మిగిలిన వాటికి కూడా పూర్తి చేయాలని, అలాగే ఆపరేషన్లు చేసిన కుక్కలకు ఖచ్చితంగా రేడియం ట్యాగ్ వేయాలని సూచించారు. ఇతర ప్రాంతాలు, మున్సిపాలిటీల నుంచి అక్రమంగా డంప్ అవుతున్న కుక్కలపై నిఘా పెంచాలని, అధికారులు ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని ఆ ప్రాంతంలోని మొత్తం కుక్కలకు ఆపరేషన్లు చేసిన తరువాత మరో ప్రాంతంలోని కుక్కలకు ఆపరేషన్లు చేయాలని మేయర్ సూచించారు. కుక్క కాటుకు గురైన వెంటనే చికిత్స అందించేలా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యూ.పీహెచ్ సీ, బస్తీ దవాఖానలలో యాంటీ రేబీస్ టీకాలు కూడా అందుబాటులో ఉన్నాయని మేయర్ తెలిపారు. బ్లూ క్రాస్ ప్రతినిది కుమారి మాట్లాడుతూ.... యాంటీ రేబీస్ టీకాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ద్వారా కుక్కల సంఖ్యను తగ్గించడమే సంస్థ ఉద్దేశమన్నారు. మొదటి రోజు 16వ డివిజన్ లోని గణేష్ నగర్ నందు కుక్కలను పట్టే కార్యక్రమాన్ని చేపట్టామని త్వరలో నగరం మొత్తం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి సతీష్ గౌడ్, మేనేజర్ జ్యోతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.






## ఒకే రోజు తల్లి.. కూతుర్ల పుట్టినరోజు

- అరుదైన అద్భుతం ఇద్దరు కుమార్తెలది తల్లిది ఒకేరోజు పుట్టినరోజు




**జయభేరి, ఇల్లందు :**

పాల్వంచ పట్టణానికి చెందిన మేదర మెట్ల శ్రీనివాస్, హిమబిందు దంపతులకు 2/8/2007 న కవల లుగా సహస్ర, సమన్వి జన్మించారు, ప్రస్తుతం వీరు ఇరువురు మొదటి తరగతి నుండి పాల్వంచలోని డి ఏ వి హైస్కూల్లో చదువుకొని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఇంటర్ మొదటి సంవత్సరం హైదరాబాదులోని అవిష్కార్ కాలేజీలో పూర్తిచేసి రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు, వారిరువురు ఆవిష్కార్ కాలేజీకి ఫలితాలలో ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించి కాలేజీకి వన్నె తెచ్చారు. సహస్ర, సమన్వి ఇరువురి పుట్టినరోజు ప్రతి సంవత్సరం ఆగస్టు రెండవ తారీకు , వీరి పుట్టినరోజు మరొక అద్భుతం చోటుచేసుకుంది వారి కన్నతల్లి అయినా హిమబిందు పుట్టినరోజు కూడా అదే రోజు కావడం అరుదైన అద్భుతమని చెప్పవచ్చు, సహస్ర ,సమన్వి తండ్రి మేదరమెట్ల శ్రీనివాస్ పాలంచ పట్టణంలో శ్రీను మెడికల్ స్థాపించి ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన ప్రజల కోసం అనేక సామాజిక సేవలు అందించారు. పూర్తిగా వైద్య సౌకర్యాలు లేని పల్లె గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పాల్వంచ ప్రాంతంలో సేవలు అందించారు. అంతేకాకుండా పాల్వంచ దగ్గర్లో ఉన్న శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగు అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తూ శ్రీ వేంకటేశ్వర ఆశీస్సులు పొందుతున్నారు. శ్రీనివాస్ నుపాల్వంచలో నూటికి 90 మంది శీనన్న అని పిలుస్తూ ఉంటారు. సహస్ర , సమన్వి కవలల దినోత్సవం సందర్భంగా అనేకమంది శుభాకాంక్షలు తెలియజేశారు..

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీజేపీ

**జయభేరి, అదిలాబాద్, ఫిబ్రవరి 21**

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా కేంద్ర ప్రభుత్వమే ఎక్కువగా అభివృద్ధికి నిధులు కేటాయించిందని, అయినా ఇంకా రజాకార్ల పాలన కొనసాగుతూనే ఉందని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ అభివృద్ధి పరిచిన జాతీయ రహదారులపైనే ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ పాదయాత్రలు చేపడుతున్నారని అసోం సీఎం హిమంత బిశ్వశర్మ అన్నారు. బీజేపీ విజయ సంకల్ప బస్సు యాత్రలో భాగంగా మంగళవారం నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని స్థానిక ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. .విజయ సంకల్ప యాత్ర 5,500 కిలోమీటర్ల మేర సాగనుందని, మూడోసారి ముచ్చటగా మోదీనే ప్రధానమంత్రిగా చేసి, దేశం అభివృద్ధి పథంలో సాగాలనే ఉద్దేశంతో యాత్ర కొనసాగుతుందని హిమంత బిశ్వ శర్మ తెలిపారు. తెలంగాణలో బీజేపీ రోజురోజుకు బలపడుతుందని 2018 సంవత్సరంలో 6.8 శాతం ఓట్లు సంపాదించగా, 2023 లో 14.9 అయిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, వీళ్ల పాలన రజాకార్ల పాలనని, దీన్ని అంతం చేసే రోజులు వస్తున్నాయన్నారు. భారత ప్రజలు కాంగ్రెస్ ని తరిమి మోదీని తీసుకొచ్చారని, కేంద్రంలోని బీజేపీ సర్కార్ రామ మందిరం కలను సాకారం చేసిందన్నారు. ప్రస్తుతం ప్రజలు మోడీని 3వ సారి ప్రధానిగా తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత మోదీదేనని కొనియాడారు. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోతుందని, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఊసే లేదని అన్నారు. ప్రధాని మోదీ మాత్రం పక్కాగా హామీలను నెరవేర్చి వ్యక్తి అని కొనియాడారు. అసోం రాష్ట్రంలో పెట్రోల్ 98 రూపాయలు కాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ పై టాక్స్ వేసి 110 రూపాలకు ఇస్తూ ప్రజలపై భారాన్ని వేస్తున్నారని తెలిపారు. కరోనా విపత్కర పరిస్థితులలో ఉచిత వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీదని, ప్రపంచ దేశాలే తన వైపు తిరిగి చూస్తున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ముధోల్ నియోజకవర్గం నుండి బీజేపీ ఎంపీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ అందించాలని, ఆదిలాబాద్ పార్లమెంట్ సీటుని గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ బహిరంగ సభలో మణిపూర్ మంత్రి సుసింద్రీ, జాతీయ ఓబీసీ నాయకులు,రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, బీజేపీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాయల్ శంకర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, పదాధికారులు, యాత్ర ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# త్వరలో సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి
- ఈ నెల 26న కొత్తగూడెంలో సోలార్ ప్లాంట్ ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క
- సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు
- సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష



**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డి బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఆభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

# 200 కోట్లు కూడా తెచ్చుకోలేని కిషన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 21**



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్ అయ్యారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి.. మాటలు అవమానించే విధంగా ఉన్నాయన్నారు. భువనగిరి ఖిల్లా మీద రోప్ వే వేసుకుందాం అని 200 కోట్లు అడిగానని.. కిషన్ రెడ్డి కనీసం స్పందించలేదని ఆయన మండిపడ్డారు. నాలుగు ఏండ్ల నుండి ఫైల్ దగ్గర పెట్టుకున్నాడని, సొంత రాష్ట్రానికి 200 కోట్లు తెచ్చుకోలేక పోయాడని కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి కాంగ్రెస్ మీద మాట్లాడటం సరికాదని, టచ్ చేసి చూడు మా ప్రభుత్వంని పడగొడతాం అన్నట్టు మాట్లాడుతున్నాడని ఆయన వ్యాఖ్యానించారు. కేబినెట్ మంత్రిగా 200 కోట్లు అవ్వలేని వాడివి.. ఏం మాట్లాడుతున్నావని, గడ్కరీ దగ్గర 3000 కోట్ల పనులు తెచ్చుకున్నానన్నారు. కానీ కిషన్ రెడ్డి 200 కోట్లు ఇవ్వలేదని, పిచ్చి మాటలు మాట్లాడకు కిషన్ రెడ్డి.. అవసరం అయితే ప్రధాని ని కలుస్తామని, నేషనల్ హైవే లు తెస్తామని, కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి రాలేదన్నారు.అంతేకాకుండా..'మోడీ మాట్లాడిన మాటలు ఆడియో చూపెట్టమని అంటావా. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు ..ఇచ్చారా. 500 గ్యాస్..1200 చేసింది మీరు. బ్లాక్ మని తెస్తా అన్నాడు.. జనం బ్యాంకుల్లో ఖాత డబ్బులు కొట్టేశాడు మోడీ. రైతులు ధర్నా చేసినా పట్టించుకోలేదు. త్వరలోనే రెండు.. మూడు రోజుల్లో రెండు హామీలు అమలు చేస్తాం. కిషన్ రెడ్డి మూసి గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదు. నమామి గంగా కి 4 వేల కోట్లు పెట్టారు. మూసి కి ఎందుకు నిధులు ఇవ్వలేదు మరి. బీఆర్ఎస్ కేసుల నుండి తప్పించుకోవడానికి బీజేపీ తో లోపాయి కారి ఒప్పందం. లోపాయకారి ఒప్పందం లో భాగంగా కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నారు. ఇదే విషయం ఢిల్లీలో ఓ బీజేపీ నాయకుడు చెప్పారు. శత్రువు దగ్గరికి.. వెళ్లి కేటీఆర్ని సీఎం గా ఆశీర్వదించండి అన్నారు అంటేనే దోస్తీ కుదిరినట్టు. బీఆర్ఎస్ ఖతం అయ్యే పార్టీ. కేఆర్ఎంబీ అంటే కేటీఆర్.. హరీష్ రావుకి తెలియదు. మొదటి అసెంబ్లీ సమావేశాలలో కేసీఆర్ సీట్ల కేటీఆర్ కూర్చున్నాడు. రెండు సెషన్ లో ఎందుకో కూర్చోలేదు. హరీష్ ని ముందు పెట్టారు. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీకి 200 కోట్లు నిధులు పెట్టారు. మీరు అప్పగించకపోతే.. నిధులు ఎందుకు పెట్టారు. బుద్దున్న గాడిద ఎవడైనా సరే.. ఎస్ఎల్బీసీ ని పూర్తి చేసే వాడు. పదేళ్ళలో ఎందుకు పూర్తి చేయలేదు. వెలిగొండ లో జగన్ రెండు టన్నెల్ మూడేళ్ళలో పూర్తి చేశారు.' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



# రేవంత్ పై కవిత గురి

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 21**

మరోసారి రేవంత్ రెడ్డి సర్కార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శనాస్త్రాలు సంధించారు. అణగారిన వర్గాల ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి సర్కారు తీరని అన్యాయం చేస్తోందని, ఇటీవల జారీ చేసిన గ్రూప్ - 1 నోటిఫికేషన్ లో రోస్టర్ పాయింట్లు లేని హారిజంటల్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత. దీని వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలు ఉద్యోగావకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె మండిపడ్డారు. రోస్టర్ పాయింట్లు లేకుండా అసలు మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్ల కల్పించగలరా ? 546 గ్రూప్ 1 పోస్టుల్లో మహిళలకు ఎన్ని పోస్టులు కేటాయించారు ? అని ఆమె ప్రశ్నించారు. రోస్టర్ పాయింట్లను రద్దు చేస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని ఆమె తెలిపారు. పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు అమలు చేసి మహిళల ప్రయోజనాలను, హక్కులను ప్రభుత్వం కాపాడాలని ఆమె ట్విట్టర్ (ఎక్స్) లో పోస్ట్ చేశారు.




# 108 ఉద్యోగులను వెంటనేతీసుకోవాలి

**జయభేరి, హైదరాబాద్:**

108 అంబులెన్స్ లు నడవకున్నా జీవీకే ఈఎంఆర్ఐ ప్రభుత్వంతో బిల్లులు చెల్లించుకుంటుందని తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల జేఏసి జనరల్ సెక్రటరీ కే.శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా వద్ద మాట్లాడుతూ జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ 108 ఈఎండి పైలట్ ఉద్యోగులను భయ బ్రాంతులకు గురి చేయడం వల్ల ఉద్యోగులు రాలేక పోతున్నారు. 2011 ఎంఓయూ జరిగిన ప్రకారం ప్రతి ఉద్యోగికి లక్షా యాభై వేలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు చెల్లించ లేదు. 2018లో 8 గంటలు పని చేసి తొలగించిన 187 మంది ఉద్యోగులను వెంటనే తీసుకోవాలి. జీవీకే ఈఎంఆర్ఐ అనే సంస్థను 108 నుండి తొలగించి కొత్త సంస్థకు అప్పజెప్పాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. లేని పక్షంలో యాదగిరి గుట్ట నుండి హైదరాబాద్ వరకు పాద యాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు.



# పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి.. డాక్టర్ జన్ను పరంజ్యోతి

**జయభేరి, నర్సంపేట :**

బుదవారం వరంగల్ పార్లమెంట్ ఆశావహులు డాక్టర్ జన్ను పరంజ్యోతి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించడం జరిగింది అనంతరం సమాచార హక్కు చట్ట పరిరక్షణ అవగాహన సదస్సు పోస్టర్ ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తో కలిసి అవిష్కరించడం జరిగింది

# టిపిఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా ఎండి.అజహర్

- టిపిఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక





**జయభేరి, ఇల్లందు :**


తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు ఫెడరేషన్ (టిపిఎస్ఎఫ్) ఇల్లందు మండల నూతన కమిటీని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండి అజహర్ (సుదిమళ్ళ), ఉపాధ్యక్షులు భూక్య కిరణ్ (కొమరారం), ప్రధాన కార్యదర్శి టి.యాకరాజు (మామిడి గుండాల), ట్రెజరర్ పి.ప్రదీప్ (పోచారం తండా) కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులు ఎంపీడీవో ధన్ సింగ్, ఎంపీఓ చిరంజీవి లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సుస్మిత,దీప్తి, రుద్రనాగమణి, హర్షిని,మోహన్,కృష్ణ చైతన్య,నీలిమ,సునీల్, నాగమణి,పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

**జయభేరి, టేకులపల్లి :**

తెలంగాణ పంచాయితీ సెక్రెటరి ఫెడరేషన్ (టీపీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. బుధవారం టేకులపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా బంగారు సందీప్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా వీరమస్ దీప్తి, ట్రెజరర్ గా సీహెచ్ శ్రీహరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ సభ్యులు సందీప్, లక్ష్మీనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయితీ కార్యదర్శులు గోపాలకృష్ణ, చిట్టి, కవిత వి.శిరీషా ,మీనా కుమారి నరేష్ ,మహేందర్ శరత్ డి.శిరీషా, ప్రశాంత్ ,కిరణ్ రాజు, పాషా, అజయ్ వరుణ్ ,శ్వేత, దుర్గ భవాని రజిత, రంజిత సౌజన్య, నాగమణి సంజీవ్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా బానోతు విజయలక్ష్మి



**జయభేరి, ఇల్లందు :**

బిజెపి నాయకురాలు డాక్టర్ బానోతు విజయలక్ష్మి కి బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా మహిళా మోర్చా ప్రెసిడెంట్ డాక్టర్ శిల్పా రెడ్డి బాధ్యతలు అప్పగించారు.ఈ మేరకు డాక్టర్ బి ఉమాశంకర్ స్టేట్ ఆఫీస్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ఆమె అన్నారు. బాధ్యతలు అప్పగించిన బిజెపి అధిష్టానానికి,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహిళా మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ శిల్పారెడ్డికి,విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు




# సహజంగా కనిపించడం ఇష్టం..

కెరీర్ ఆరంభంలో తాను కొన్ని విచిత్రమైన అనుభవాలను ఎదుర్కొన్నానని, దర్శకులు తన పాత్ర విషయంలో ఏం చెబుతున్నారో అర్థమయ్యేది కాదని చెప్పింది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాటి అనుభవాలను పంచుకుందీ భామ. ఆమె మాట్లాడుతూ 'కెరీర్ తొలినాళ్లలో ఓ సినిమా ఆడిషన్‌కు వెళ్లాను. దర్శకుడు సినిమాలోని పాత్ర గురించి ఏం చెబుతున్నారో అర్థం కాలేదు. ఓ లుక్ టెస్ట్‌కు వెళ్లినప్పుడు కూడా ఫొటోగ్రాఫర్ నాకు ఆ పాత్ర సూట్ కాదన్నట్లుగా మాట్లాడాడు. ఆ తర్వాత ఆయనే వచ్చి క్షమాపణ చెప్పాడు. ఇలాంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి' అని తెలిపింది. అయితే సినిమాల విషయంలో తనకు కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయని, తన పాత్ర విషయంలో దర్శకుడితో పాటు తన టీం కూడా సహాయం చేస్తుందని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. 'కొందరు నన్ను బరువు తగ్గితే బాగుంటుందని చెబుతుంటారు. కానీ ఆ అవసరం లేదు. తెరపై సహజంగా కనిపించడానికే నేను ప్రాధాన్యతనిస్తాను. దర్శకులు సూచనల మేరకు నటిస్తే ఏ పాత్రలోనైనా రాణించవొచ్చని నేను నమ్ముతాను' అని మృణాల్ ఠాకూర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ భామ విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.



# హీరోయిన్ త్రిషకు క్షమాపణలు

## చెప్పిన అన్నాడీఎంకే మాజీ నేత ఏవీ రాజు..!





హీరోయిన్ త్రిష కృష్ణన్‌కు అన్నాడీఎంకే మాజీ నేత ఏవీ రాజు క్షమాపణలు తెలిపారు. ఇటీవల ఆయన త్రిషపై అభ్యంతర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై సినీ, రాజకీయ నాయకులతో పలువురు ప్రముఖులు మండిపడ్డారు. ఈ క్రమంలో ఆయన క్షమాపణలు చెబుతూ.. తన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. నటిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. అలాగే, దర్శకుడు చరణ్, నటుడు కరుణాదాస్‌తో పలువురికి క్షమాపణలు చెబుతున్నానని.. ఎవరి మనోభావాలు దెబ్బతిన్నట్లయితే క్షమించాలని కోరారు. అన్నాడీఎంకే తమిళనాడు ఏఐఏడీఎంకే నేత ఏవీ రాజుకీ, అన్నాడీఎంకే పార్టీ ఎమ్మెల్యే జీ వెంకటాచలానికి మధ్య వివాదం కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఏవీ రాజు.. వెంకటాచలాన్ని ఉద్దేశించి విమర్శలు చేస్తూ మధ్యలో హీరోయిన్ త్రిష కృష్ణన్ పేరును ప్రస్తావించాడు. అంతటితో ఆగకుండా ఆమె వ్యక్తిగత జీవితంపై సంచలన కామెంట్స్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైర్ అయ్యింది. దీనిపై త్రిష సైతం మండిపడింది. ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఏ స్థాయికైనా దిగజారగల ఇలాంటి నీచమైన మనుషులను మళ్లీ మళ్లీ చూడడం మరింత ఘోరంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. తన ఓపిక నశించిందని.. ఇక అలాంటి వ్యక్తులను క్షమించనని.. వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా లీగల్ డిపార్ట్‌మెంట్ నుంచే సమాధానం వస్తుందంటూ హెచ్చరించింది. ఏవీ రాజు వ్యాఖ్యలపై పలువురు సినీ తారలు మండిపడ్డారు. హీరో విశాల్ సైతం రాజకీయ నేత వ్యాఖ్యలను ఖండించారు. ఇక త్రిష సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా 'లియో' చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం ఐదు సినిమాల్లో నటిస్తున్నది. విదా ముయార్చి చిత్రంలో అజిత్‌తో జతకట్టబోతున్నది. మోహన్‌లాల్ లీడ్‌లో తెరకెక్కనున్న రామ్, ఐడెంటిటీ, థగ్ లైఫ్ చిత్రాలతో పాటు మెగాస్టార్ హీరోగా తెరక్కెతున్న విశ్వంభర చిత్రంలోనూ కనిపించబోతున్నది. దాదాపు 18 సంవత్సరాల తర్వాత చిరుతో జంటగా నటిస్తున్నది.




# ప్రియుడితో మూడు ముళ్లు వేయించుకున్న రకుల్

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ తన ప్రియుడు జాకీ భగ్నానీతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పంజాబీ ఆనంద్ కరాజ్, సింధీ సంప్రదాయాల ప్రకారం రకుల్ జాకీ భగ్నానీ పెళ్లి జరిగింది. గోవాలోని ఐటీసీ గ్రాండ్ రిసార్ట్‌లో అతి కొద్దిమంది అతిథుల సమక్షంలో అంగరంగ వైభవంగా రకుల్ పెండ్లి జరిగింది. ఈ వేడుకకు శిల్పాశెట్టి, ఆయుష్మాన్ ఖురానా, అర్జున్ కపూర్, డేవిడ్ ధావన్‌తో పాటు పలువురు సెలబ్రెటీలు హాజరయ్యారు. ఈ పెండ్లి ఫొటోలను తాజాగా రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేశారు. ఈ పెండ్లి ఫొటోలు ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# హైదరాబాద్ 'ప్రేమలు'..

## మలయాళంలో బ్లాక్ బస్టర్

మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం 'ప్రేమలు'. రూ.11 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 09న విడుదలై కేవలం 12 రోజుల్లోనే రూ.50 కోట్ల వసూళ్లను సాధించింది. తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ప్రస్తుత యూత్‌ను తెగ ఆకట్టుకుంటుంది. ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది. ఇక ఫన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం మలయాళీలతో పాటు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సినిమాలో వచ్చిన చార్మినార్, ట్యాంక్‌బండ్, తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం సీన్స్ అయితే మూవీకే హైలెట్ అని చెబుతున్నారు. మనం రోజు తిరిగే హైదరాబాద్ ఇంత అందంగా ఉంటుందా అనేంతలా క్యాప్చర్ చేసి హైదరాబాదీలకు ఒక లవ్ స్టోరీ ఇచ్చాడు అని దర్శకుడికి కామెంట్లు చేస్తున్నారు. ఇక మలయాళంలో హిట్ అయిన ఈ సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. త్వరలో ఎవరో ఒక నిర్మాత ఈ సినిమాను కొనుగోలు చేసి తెలుగు డబ్బింగ్ చేయించి రిలీజ్ చేసినా ఆశ్చర్యం లేదు.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com